08-02-2026 ప్రాత:మురళి ఓంశాంతి "అవ్యక్త బాప్ దాదా" రివైజ్ 31-12-08
మధువనం

"ఈ కొత్త సంవత్సరములో పరివర్తన శక్తి యొక్క వరదానము ద్వారా నెగెటివ్ ను పాజిటివ్ లోకి పరివర్తన చేసి సంకల్పాలను, శ్వాసను, సమయాన్ని సఫలము చేసుకోండి, సఫలతా మూర్తులుగా అవ్వండి"

ఈ రోజు కొత్త జీవితాన్ని ఇచ్చే తండ్రి తమ నలువైపులా ఉన్న కొత్త జీవితాన్ని ధారణ చేసే పిల్లలను చూసి హర్షిస్తున్నారు. ఈ కొత్త జీవితము ఉన్నదే కొత్త యుగాన్ని తయారుచేయడానికి. మనుష్యులు కొత్త సంవత్సరాన్ని జరుపుకుంటారు మరియు మీరందరూ కొత్త జీవితము కల పిల్లలు, మీరు ఆత్మలందరికీ అభినందనలను కూడా తెలియజేస్తారు మరియు దానితో పాటు కొత్త యుగము ఇక వచ్చేసినట్లే అన్న శుభవార్తను కూడా తెలియజేస్తారు. పిల్లలైన మీ అందరికీ అయితే బాబా వారసత్వము రూపములో బంగారు ప్రపంచము యొక్క కానుకను ఇచ్చారు. ఆ బంగారు ప్రపంచములో అనేక బంగారు కానుకలు ఉండనే ఉన్నాయి. ఆ బంగారు ప్రపంచము అనే కానుక అయితే మా జన్మ సిద్ధ అధికారము అని మీ అందరికీ ఇదే నషా ఉంది కదా. ఈనాటి ప్రపంచములో ఎవరు ఎవరికి ఎంత గొప్ప కానుకను ఇచ్చినా కానీ, అంత గొప్ప కానుక ఏమి ఇస్తారు! కిరీటము లేక సింహాసనము. కానీ బంగారు ప్రపంచము అనే మీ కానుక ముందు అది ఏపాటిది? అదేమైనా పెద్దదా! మా తండ్రి మాకు అన్నిటికన్నా ఉన్నతోన్నతమైన కొత్త యుగాన్ని కానుకగా ఇచ్చారు అని మీ హృదయములో సంతోషము ఉంది. నిశ్చయము ఉంది మరియు ఇది నిశ్చితము. ఈ విధిని ఎవ్వరూ తప్పించలేరు. ఈ అచంచల నిశ్చయము సదా స్మృతిలో ఉంటుందా! అది సదా ఉంటుందా లేక అప్పుడప్పుడూ తగ్గిపోతుందా? జన్మ సిద్ధ అధికారము అన్నప్పుడు జన్మ సిద్ధ అధికారాన్ని ఎప్పుడూ తప్పించలేరు.

ఈ రోజు మీరందరూ వేరు-వేరు స్థానాల నుండి కొత్త సంవత్సరాన్ని జరుపుకోవడానికి వచ్చారు. ఈ కొత్త సంవత్సరములో ఏ లక్ష్యము పెట్టుకున్నారు? ఈ కొత్త సంవత్సరములో విశేషముగా ఏం చేయాలి? ఈ కొత్త సంవత్సరము యొక్క విశేషత ఏమిటంటే - బాబా సమానముగా సంపన్నముగా మరియు సంపూర్ణముగా అవ్వవలసిందే. ఏ పురుషార్థము చేయవలసి వచ్చినా కానీ బాబా సమానముగా అవ్వవలసిందే అన్నది నిశ్చితము. మరి చెప్పండి, అందరి మనసులలో ఈ పక్కా సంకల్పమే ఉంది కదా! ఉందా? తల ఊపండి. పిల్లలు ప్రతి ఒక్కరూ బాబా సమానముగా అవ్వాలి అన్నదే బాబా కూడా కోరుకుంటున్నారు. బాబా అయితే బాబాయే, కానీ పిల్లలు తండ్రికన్నా ఉన్నతులు. మరి బాబా సమానముగా అవ్వాలన్న లక్ష్యాన్ని పూర్తి చేసుకోవడానికి బాబాను ఫాలో చెయ్యవలసి ఉంటుంది. ఆలోచించండి, బాబా, బ్రహ్మాబాబా సంపూర్ణముగా ఎలా అయ్యారు? వారి విశేషత ఏమిటి? సంపూర్ణతకు విశేషముగా ఏది ఆధారముగా నిలిచింది? బ్రహ్మాబాబా తమ ప్రతి సమయాన్ని సఫలము చేసారు, శ్వాస-శ్వాసను, క్షణ-క్షణమును సఫలము చేసారు. మరి బాబా సమానముగా అవ్వడానికి ఈ సంవత్సరము ఏ లక్ష్యాన్ని పెట్టుకుంటారు? సఫలము చేయాలి మరియు సఫలతామూర్తులుగా అవ్వవలసిందే. సఫలత మన మెడలోని హారము. సఫలత మన తండ్రి ఇచ్చిన వారసత్వము. కావున ఈ లక్ష్యముతో చెక్ చేసుకోండి, ప్రతి రోజూ స్వయాన్ని చెక్ చేసుకోండి - సఫలతామూర్తులుగా అయి సమయాన్ని, శ్వాసను, ఖజానాలను, శక్తులను, గుణాలను, అన్నింటినీ సఫలము చేసామా? ఎందుకంటే ఇప్పటి సఫలతతో భవిష్యత్తు కూడా జమ అవుతుంది. ఇప్పుడు ఏదైతే సఫలము చేస్తారో, దాని ఫలము 21 జన్మల కొరకు జమ అవుతుంది. తెలుసు కదా! ఇంతకుముందు కూడా వినిపించి ఉన్నాము. ఒకవేళ మీరు సమయాన్ని సఫలము చేసుకుంటే భవిష్యత్తులో కూడా మీకు రాజ్య భాగ్యము యొక్క పూర్తి సమయమంతా రాజ్య భాగ్యము ప్రాప్తిస్తుంది. శ్వాసను సఫలము చేసుకుంటే 21 జన్మలు ఆరోగ్యముగా ఉంటారు. ఎప్పుడూ ఏ విధముగానూ ఆరోగ్యములో లోటు ఉండదు. అలాగే ఏ ఖజానాలైతే జమ చేసుకుంటారో, అన్నింటికన్నా పెద్ద ఖజానా జ్ఞానము. జ్ఞానము అనగా వివేకము లేక అవగాహన. జ్ఞానము యొక్క ఖజానాను సఫలము చేసుకోవడముతో భవిష్యత్తులో మీరు ఎంత తెలివైనవారిగా అవుతారంటే ఇక మీకు ఎటువంటి మంత్రుల సలహా తీసుకోవాల్సిన అవసరము ఉండదు. స్వయమే అఖండమైన, అచంచలమైన రాజ్యాన్ని నడిపిస్తారు మరియు మీ రాజ్యములో ఎటువంటి విఘ్నాలు ఉండవు. నిర్విఘ్నము, అఖండముగా, అచంచలముగా ఉంటుంది. జ్ఞాన ఖజానాను జమ చేసుకోవడము వలన లభించే ఫలము ఇది. ఒక్క జన్మ సఫలము చేసుకుని అనేక జన్మలు సఫలత యొక్క ఫలాన్ని అనుభవిస్తారు. అదే విధముగా ఏవైతే శక్తులు ప్రాప్తించాయో, వాటిని స్వయము పట్ల మరియు ఇతరుల పట్ల

సఫలము చేసుకుంటే, అప్పుడు భవిష్యత్తులో మీ రాజ్యములో సర్వశక్తులు ఉంటాయి, ఎప్పుడూ శక్తి తగ్గదు. ఏ శక్తి యొక్క లోటు ఉండదు. అలాగే ఒకవేళ గుణాలను దానము చేస్తే మీ అంతిమ 84వ జన్మ వరకు కూడా ఏవైతే జడ చిత్రాలను తయారుచేస్తారో, అక్కడ అంతిమము వరకు మీ మహిమను ఏమని చేస్తారు? సర్వగుణ సంపన్నులు. ఇలా ఒక్కొక్క సఫలతా ప్రాప్తికి అనేక జన్మలు అధికారులుగా అవుతారు. మరి ఈ సంవత్సరము ఏమి చేయాలి? ఒక్క శ్వాస, ఒక్క క్షణము కూడా అసఫలము అవ్వకూడదు, జమ చేసుకోవాలి అని లక్ష్యము పెట్టుకోవాలి. జమ చేసుకునే సమయము ఒక చిన్నని జన్మ మరియు ఫలము పొందే సమయము 21 జన్మలు. మరి ఈ సంవత్సరములో బాబా సమానముగా అయ్యే లక్ష్యము ఉందా? బాబా సమానంగా అవ్వాల్సిందే అని అందరికీ లక్ష్యము ఉందా? అవ్వాలి అని కాదు, అవ్వవలసిందే. అవ్వవలసిందే అన్నదానిని అండర్ లైన్ చేయండి. అచ్ఛా. పిల్లలు కూడా అవుతారా? చిన్న-చిన్న పిల్లలు కూడా అవుతారు. పిల్లల కిరీటము బాగుంది. (పిల్లలందరూ కిరీటము ధరించి ఉన్నారు). చాలా బాగా అనిపిస్తుంది.

మరి ఈ సంవత్సరానికి లక్ష్యము కూడా తీసుకున్నారు, అలాగే దానితో పాటు బాబాను ఫాలో చేసే మంత్రము కూడా చేపట్టారు, అదేమిటంటే - సఫలము చేసి సఫలతామూర్తులుగా అవ్వాలి. ఇందుకోసం బాప్ దాదా పిల్లలకు ఎక్కువ శ్రమ చేసే కష్టము కూడా ఇవ్వరు. చాలా సహజమైన విధిని తెలియజేస్తారు, సహజమైన విధి ఏమిటి? ఏ సంకల్పము చేసినా కూడా, ముందుగా చెక్ చేసుకోండి - బాబాకు ఈ సంకల్పము ఉండేదా! మాట మాట్లాడినప్పుడు చెక్ చేసుకోండి. బాబా సమానముగా అవ్వాలి కదా! కావున సంకల్పాలు, మాటలు మరియు కర్మలు, సంబంధ-సంపర్కాలలో ముందుగా ఆలోచించండి మరియు చెక్ చేసుకోండి - బాబాది ఇలా ఉండేదా? మరియు అటువంటి స్వరూపముగానే అవ్వండి. బ్రహ్మాబాబాను ఫాలో చేయండి. ఫాలో ఫాదర్ అని అంటూ ఉంటారు కదా! కొంతమంది పిల్లలు చాలా మంచి-మంచి ఆటలను చూపిస్తూ ఉంటారు. ఎటువంటి ఆటలను చూపిస్తారో తెలుసా? ఫాలో చెయ్యరు, కానీ ఏమంటారు? కావాలనుకోలేదు కానీ, అలా అయిపోయింది. ముందు ఆలోచించి, కేవలం ఆలోచించడమే కాక స్వరూపముగా అవ్వండి. ఒకవేళ స్వరూపముగా అయిపోతే, ఇక - అనుకోలేదు కానీ అయిపోయింది అని అనరు. చేసేది, ఆలోచించేది శ్రేష్ఠ ఆత్మలైన మీరు. మీరు యజమానులు. అలా అయిపోయింది అని అంటున్నారంటే దాని అర్థము - కర్మేంద్రియాలపై కంట్రోల్ (నియంత్రణ) లేదు అని.

ఈ కొత్త సంవత్సరములో ఇదే స్లోగన్ ను గుర్తుంచుకోండి - బాబా సమానముగా చెయ్యాల్సిందే, అవ్వవలసిందే. కష్టమైతే కాదు కదా? బాబా ఏ విధముగానైతే చేసారో అదే విధముగా చేయాలి. కాపీ చెయ్యడమైతే సహజమే కదా! ఆలోచించవలసిన అవసరమే ఉండదు. అంతేకాక, ఏ విధముగా బాబా, బ్రహ్మాబాబా ఫరిశ్తాగా అయ్యారో, అలాగే మీరందరూ ఫరిశ్తా సో దేవతగా అవ్వవలసిందే అన్నది నిశ్చితము. మీరు కూడా ఫరిశ్తా సో దేవతగా అవ్వవలసిందే. కొంతమంది పిల్లలు అంటారు - నడుస్తూ, నడుస్తూ అపోజిషన్ చాలా జరుగుతుంది అని. అపోజిషన్ కారణముగా పొజిషన్ నుండి కిందకు వచ్చేస్తారు. కానీ గుర్తుంచుకోండి, బాబా సమానముగా అవ్వాలంటే స్థాపన ఆదిలో బ్రహ్మాబాబా ఎన్ని అపోజిషన్లను పొజిషన్ లోకి పరివర్తన చేసారు? ప్రతి విషయము కొత్తదిగా, ఛాలెంజ్ గా ఉండేది. ఇప్పుడైతే కాలము ఎంతో మారిపోయింది కానీ ఒంటరిగా బ్రహ్మాబాబా ఎంతగా స్వమానము అనే సీట్ పై కూర్చుని పొజిషన్ ద్వారా అపోజిషన్ ను ఎదుర్కొన్నారు! ఎక్కడైతే పొజిషన్ ఉంటుందో అక్కడ అపోజిషన్ ఏమీ చేయలేదు. ఇంతకుముందు ఏమనేవారు? హంగామా చేస్తున్నారు అని అనేవారు. ఇప్పుడు ఏమి అంటున్నారు? అద్భుతము చేస్తున్నారు అని అంటున్నారు. ఇంత తేడా వచ్చింది. కారణము ఏమిటి? బ్రహ్మాబాబా స్వయము స్వమానము అనే సీట్ మరియు దృఢ నిశ్చయము అనే శస్త్రాల ద్వారా అపోజిషన్ ను సమాప్తము చేసారు. మరి మీరు ఈ సంవత్సరములో ఏమి చేస్తారు? సమానముగా అవ్వాలి కదా! ఒకవేళ అపోజిషన్ ఉన్నా కూడా మీరు స్వమానమనే సీట్ పై కూర్చుండిపోండి, అప్పుడు అపోజిషన్ అనేది పొజిషన్ లోకి మారిపోతుంది. ఉందా ధైర్యము? బ్రహ్మాబాబా సమానముగా అవ్వవలసిందే అన్న విషయములోనైతే చేతులెత్తారు, కానీ అంతటి ధైర్యముందా? ముందు స్వ పరివర్తన, ఆ తర్వాత సంబంధ-సంపర్కములోని అనేక ఆత్మలు మరియు ఆ తర్వాత విశ్వములోని ఆత్మలు. వీరందరినీ మీ మనసా శుభ భావన, శుభ కామన ద్వారా, దృఢ సంకల్పము ద్వారా పరివర్తన చేయండి.

ఈ సంవత్సరములో బాప్ దాదా విశేషముగా ఒక శక్తి యొక్క వరదానాన్ని కూడా ఇస్తున్నారు. నా బాబా అని హృదయపూర్వకముగా అంటే శక్తి హాజరవుతుంది. ఊరికే నా బాబా అని అనటము కాదు. హృదయపూర్వకముగా అంటే, అధికారము ఉంచితే, నా బాబా అనగానే శక్తి మీ ఎదుట హాజరు అయిపోతుంది. అది ఏ శక్తి? పరివర్తన శక్తి.

పరివర్తన శక్తితో విశేషముగా నెగెటివ్ ను పాజిటివ్ లోకి పరివర్తన చేయండి. నెగెటివ్ సంకల్పాలను, నెగెటివ్ నడవడికను చూస్తూ పాజిటివ్ లోకి పరివర్తన చేయండి. పాజిటివ్ చూడటము, మాట్లాడటము, చెయ్యటము కేవలం శుభ భావన మరియు శుభ కామన ద్వారానే సహజమవుతుంది ఎందుకంటే ఈ అపోజిషన్ అయితే వస్తుంది, కానీ మీ పరివర్తన శక్తి మీకు సహజముగా సఫలతను ఇప్పిస్తుంది. మరి అర్థమయిందా, ఈ సంవత్సరము యొక్క విశేష వరదానమైన పరివర్తన శక్తిని దృఢ సంకల్పముతో కార్యములో వినియోగించండి. చేయగలరు కదా పరివర్తన? మీరు ఛాలెంజ్ చేసారు, గుర్తుంది కదా! మీరు విశ్వ పరివర్తకులు కదా! మీ టైటిల్ యే విశ్వ పరివర్తకులు అని ఉంది, మరి అటువంటప్పుడు స్వయాన్ని పరివర్తన చేసుకోవడము కష్టమా! మనసులో ఎటువంటి కష్టమైన విషయము వచ్చినా కానీ, వాస్తవానికి అది కష్టమైన విషయము కాదు కానీ మీరు దానిని అలా చేసేస్తారు. మాస్టర్ సర్వశక్తివంతుల ఎదురుగా ఏది కష్టము? కానీ మీరు ఒక పొరపాటు చేసి దానిని కష్టముగా చేసేసుకుంటారు. ఉదాహరణకు చూడండి, ఒకవేళ ఇక్కడ అకస్మాత్తుగా అంధకారము ఏర్పడితే ఎవరైనా పొరపాటున అంధకారాన్ని పారద్రోలాలని చూస్తే అంధకారము పోతుందా? సరైన విధి ఏమిటంటే మీరు ప్రకాశాన్ని ఇచ్చే స్విచ్ ను ఆన్ చేయండి, అప్పుడు అంధకారము క్షణములో పారిపోతుంది. మీరు కూడా ఇదే పొరపాటు చేస్తారు. ఏ విషయమైతే అయిపోయిందో, దానికి ఎందుకు, ఏమిటి, ఎప్పుడు, ఎలా... ఈ క్యూ లోకి వెళ్ళిపోతారు. చిన్న విషయాన్ని పెద్దగా చేసుకుంటారు, మరి పెద్ద విషయమంటే కష్టముగానే అనిపిస్తుంది. చిన్న విషయముగా చేసుకున్నట్లయితే సహజమవుతుంది. బాబా ఏ శక్తినైనా కార్యములో వినియోగించేందుకు చాలా సహజమైన విధిని తెలియజేసారు, అదేమిటంటే - ''నేను మాస్టర్ సర్వశక్తివంతుడను'', మీ ఈ స్మృతి అనే సీట్ పై కూర్చోండి. ఒకవేళ ఈ సీట్ పై కూర్చున్నట్లయితే అప్సెట్ అవ్వరు (డిస్టర్బ్ అవ్వరు). సీట్ లేకపోతే అప్సెట్ అవుతారు, సీట్ ఉంటే అప్సెట్ అవ్వరు. 63 జన్మల సంస్కారాలు ఇమర్జ్ అవుతాయి. 63 జన్మలు ఎలా ఉన్నాయి? ఇప్పుడిప్పుడే సెట్, ఇప్పుడిప్పుడే అప్సెట్. కావున సదా స్వమానము అనే సీట్ పై సెట్ అయి ఉండండి. అంతేకాక ఈ సంవత్సరములో ఏమి చేస్తారు? కొత్త సంవత్సరములో కానుకలనైతే అందరికీ ఇస్తారు కదా. మరి ఏ కానుకను ఇస్తారు? అభినందనలను కూడా ఇస్తారు మరియు దానితోపాటు కానుక ఏమి ఇస్తారు? కానుకలైతే మీ వద్ద చాలానే ఉన్నాయి. ఎంత ఇవ్వాలనుకుంటే అంత ఇవ్వవచ్చు. స్థూలమైన కానుక అయితే అల్పకాలము కొరకు ఉంటుంది, కానీ అవినాశీ బాబా సమానముగా అయ్యే మీరు అవినాశీ కానుకను ఇవ్వండి. మనసా ద్వారా శక్తుల కానుకను ఇవ్వండి, వాచా ద్వారా జ్ఞానము యొక్క కానుకను ఇవ్వండి మరియు కర్మణా ద్వారా గుణాల కానుకను ఇవ్వండి. ఇవి అందరి వద్ద ఉన్నాయి కదా? ఉంటే తల ఊపండి. ఖజానాలు ఎన్నో ఉన్నాయి కదా, తక్కువైతే లేవు కదా. ఎవరితో కార్యములోకి వచ్చినా సరే, కార్యములోకి రావలసి ఉంటుంది కదా, వారికి ఈ సంవత్సరము బాగా కానుకలను ఇవ్వండి. కానీ అవినాశీ కానుకలను ఇవ్వండి. వినిపించాము కదా, ఎవ్వరినీ ఖాళీగా వెళ్ళనివ్వద్దు. మనసా కానుకనైనా ఇవ్వండి, లేక వాణి, కర్మ ఏదైనా ఇవ్వవచ్చు. దీని కోసం మీరు సదా ఒక అటెన్షన్ ను పెట్టవలసి ఉంటుంది, అదేమిటంటే - ప్రతి సమయము మనసులో శక్తుల స్టాక్ ను ఇమర్జ్ చేసుకుని ఉంచుకోవలసి ఉంటుంది. ఎన్ని శక్తులు ఉన్నాయి? లిస్ట్ అయితే ఉంది కదా! వాచా కారణముగా సదా మనసులో మనన శక్తిని, జ్ఞానాన్ని మననము చేసే శక్తిని, స్మృతిలో ఉంచుకోవలసి ఉంటుంది. నడవడికలో, ముఖములో, కర్మలలో గుణాల స్వరూపముగా అవ్వవలసి ఉంటుంది. సదా స్వయాన్ని గుణమూర్తిగా, జ్ఞానమూర్తిగా, శక్తి స్వరూపముగా ఇమర్జ్ చేసుకుని ఉంచుకోవలసి ఉంటుంది. అంతేకానీ శక్తులైతే ఎలాగూ ఉన్నాయి కదా, జ్ఞానమైతే ఎలాగూ ఉంది కదా అని అనుకోవడము కాదు. స్వరూపముగా అవ్వవలసి ఉంటుంది. ప్రతి ఒక్కరినీ ఈశ్వరీయ పరివారము అనే దృష్టితో, వృత్తితో చూడవలసి ఉంటుంది. ఈ సంవత్సరము సమానముగా అవ్వవలసిందే అన్నప్పుడు, అందులో అయితే చేతులెత్తారు, బాప్ దాదా యొక్క వతనములో అందరి చేతులు కనిపిస్తాయి. అక్కడ ఈ చిన్న టి.వి. ఉండదు, చాలా పెద్దది ఉంది. ఒక్క క్షణములో అన్ని సెంటర్ల రిజల్టును చూడగలరు. కావున బాప్ దాదా - బాబా సమానముగా అవ్వాల్సిందే అన్న మీ ఉత్సాహము ఏదైతే ఉందో, అందుకు సంతోషిస్తున్నారు. మీరు అదృష్టవంతులు, సంతోషకరమైన ముఖము కలవారు, ఎప్పుడూ ఆవేశపు ముఖాన్ని పెట్టుకోకండి. మిమ్మల్ని ఎవరు చూసినా మీరు సదా సంతోషముగా కనిపించాలి, మీరు ఎంతగా పనిలో బిజీగా ఉన్నా కానీ, పొరపాటును సరిదిద్దుతున్నా కానీ, అర్థం చేయిస్తూ ఉన్నా కానీ, ఆవేశముతో ఉన్న ముఖము, మాటలు ఉండకూడదు. ఈ సంవత్సరములో ఈ పరివర్తనను చేసి చూపించండి. ప్రైజ్ ఇస్తాము. పూర్తి సంవత్సరములో ఎటువంటి విషయము వచ్చినా కానీ ఎవరైతే సదా చిరునవ్వుతో ఉంటారో... అందరూ ఆత్మిక సంభాషణ అయితే చేస్తూ ఉంటారు కదా, అప్పుడు కొంతమంది సోదరీ-సోదరులు ఏమంటారంటే - ఒకవేళ ఆవేశముతో చెప్పకపోతే అర్థం చేసుకోరు, మారనే మారరు అని. మీరు ముందుగానే వీరు మారరు అన్న భావన పెట్టుకున్నప్పుడు ఇక వారికి మీ వైబ్రేషన్ ముందుగానే చేరుకుంటుంది. అందుకే ఈ సంవత్సరములో క్రోధానికి, దాని పిల్లా-పాపలకు వీడ్కోలు ఇవ్వాలి. వీలవుతుందా? ఆవేశము కూడా వద్దు.

బాబా ప్రశ్నిస్తున్నారు, ఎప్పటికప్పుడు ఎవరైతే పని కావడానికి, బాగు చెయ్యడానికి క్రోధము చేస్తున్నారో, అది బాగవుతుందా? క్రోధము చేయడము వలన ఎవరైనా మారారా? ఆ లిస్ట్ చూపించండి. వారు మరింత విసుగు చెందుతారు, బాగుపడరు. మనసులో అపోజిషన్ చేస్తారు. ఒకవేళ పెద్దవారైతే మనసులో అపోజిషన్ చేస్తారు, చెప్పలేరు కదా. చిన్నవారైతే ఏడవడము మొదలుపెడతారు. కావున ఈ సంవత్సరము ఏమేమి చేయాలి అని అన్నీ వినిపిస్తున్నాము. ఇష్టమేనా? చేస్తారా? ఇప్పుడు చేతులెత్తండి. చేస్తారా? టి.వి. వారు, ఈ ఫోటోను తీయండి. చేతులెత్తండి. కొంచెం ఎత్తి ఉంచండి. టి.వి. వారు తీస్తున్నారు. అచ్ఛా!

సమయమనుసారముగా బాప్ దాదా చూస్తున్నారు - సమయము యొక్క వేగము ఈ సమయములో తీవ్రముగా ఉంది. మరి సమయాన్ని ఎవరు ఎదుర్కోగలరు? మీరే కదా. దుఃఖితుల పిలుపును, భక్తుల పిలుపును, సమయపు పిలుపును పిల్లలు తక్కువగా వింటున్నారు అన్నది బాప్ దాదా చూసారు. పాపం వారు ధైర్యహీనులు, వారికి రెక్కలను ఇస్తే కదా ఎగరగలరు. ధైర్యము అనే రెక్కలు, ఉల్లాస-ఉత్సాహాలనే రెక్కలను ఇవ్వండి. అచ్ఛా!

నలువైపులా ఉన్న పిల్లలు ఇప్పుడు బాప్ దాదా ఇచ్చిన హోమ్ వర్కును ప్రాక్టికల్ లో చేసి ఋజువును చూపించే సుపుత్రులుగా తమ ప్రభావాన్ని చూపిస్తారు. నలువైపులా ఉన్న పిల్లలు చాలా-చాలా హృదయపూర్వక ప్రేమను మరియు హృదయపూర్వకముగా పదమాల రెట్ల ప్రియస్మృతులను స్వీకరించండి. ఇటువంటి యోగ్యులైన పిల్లలకు, శ్రేష్ఠమైన పిల్లలకు బాప్ దాదాల నమస్తే.

ఈ సంవత్సరములోని ప్రతి రోజును స్వ పరివర్తన మరియు విశ్వ పరివర్తన రూపములో జరుపుకుంటూ ఉండండి. ప్రతి రోజు కొత్త పరివర్తన, ప్రతి రోజు కొత్త సేవ, ప్రతి రోజు సదా ఉల్లాస-ఉత్సాహాలు. ఒక్క రోజు కూడా చింత, చింతన ఉండకూడదు, ఎల్లప్పుడూ ఉల్లాస-ఉత్సాహాలతో రాత్రింబవళ్ళను గడపండి. ఈ కొత్త సంవత్సరములో ప్రతి రోజు ఏదో ఒక కొత్తది స్వయము పట్ల మరియు విశ్వము పట్ల, సేవ పట్ల చేయవలసిందే. ఇటువంటి దృఢ సంకల్పము చేసి సమయాన్ని సమీపముగా తీసుకువస్తూ సంపూర్ణముగా తండ్రి సమానముగా అయి ఎగరాలి మరియు ఎగిరేలా చేయాలి. అచ్ఛా! ఓం శాంతి.

వరదానము:- ప్రతి ఒక్కరి సలహాకు గౌరవాన్ని ఇస్తూ విశ్వము ద్వారా గౌరవాన్ని ప్రాప్తి చేసుకునే బాలక్ సో మాలిక్ భవ

చిన్నవారైనా లేక పెద్దవారైనా - మీరు ప్రతి ఒక్కరి సలహాకు తప్పకుండా గౌరవాన్ని ఇవ్వండి ఎందుకంటే ఎవరి సలహానైనా తిరస్కరించడము అనగా మిమ్మల్ని మీరు తిరస్కరించుకోవడమే, అందుకే ఒకవేళ ఎవరి వ్యర్థాన్ని అయినా కట్ చేయాలన్నా ముందుగా వారికి గౌరవాన్ని ఇవ్వండి, స్వమానము ఇవ్వండి, ఆ తర్వాత శిక్షణను ఇవ్వండి. ఇది కూడా విధానము వంటిది. ఎప్పుడైతే ఈ విధముగా గౌరవాన్ని ఇచ్చే సంస్కారము నిండుతుందో, అప్పుడు విశ్వము నుండి మీకు గౌరవము లభిస్తుంది. దీని కొరకు బాలకుల నుండి యజమానులుగా, యజమానుల నుండి బాలకులుగా అవ్వండి. బుద్ధి అనంతములో శుభ కళ్యాణ భావనతో సంపన్నముగా ఉండాలి.

స్లోగన్:- మస్తకముపై సదా తోడు యొక్క స్మృతి తిలకాన్ని పెట్టుకోవడము - ఇదే సౌభాగ్యానికి గుర్తు.

అవ్యక్త ప్రేరణలు - ఏకత మరియు విశ్వాసము యొక్క విశేషతల ద్వారా సఫలతా సంపన్నులుగా అవ్వండి

ఏకతను తీసుకువచ్చేందుకు రెండు విషయాలను ధారణ చెయ్యాల్సి ఉంటుంది - ఒకటేమో ఏకనామీగా అయ్యి సదా ప్రతి విషయములో ఒక్కరి పేరే తీసుకోండి, మరొకటి - సంకల్పాలు, సమయము మరియు జ్ఞాన ఖజానా యొక్క ఎకానమీ (పొదుపు) చేయండి. ఎప్పుడైతే అందరూ ఇటువంటి ఏకనామీ మరియు ఎకానమీ కలవారిగా అవుతారో, అప్పుడు ఒక్క బాబాలో అన్ని రకాల భిన్నత్వాలు ఇమిడిపోతాయి.